హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే – ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం . . . . . . . . . . . . . . . . . . . . . . . 1
2. సృష్టికర్తయైన దేవుడు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం

ఈ పాఠ్య భాగములు అత్యంత ప్రధానమైనవి. ఎందుకంటే సృష్టికి సంబంధించిన సత్యాలు వీటిలో వివరించబడ్డాయి. పరిణామ సిద్ధాంతం గురించి ఎంతో స్వేచ్ఛగా స్కూల్ లో విద్యార్థులకు బోధిస్తున్న ఈ దినాలలో సత్యాన్ని వారికి సరిగా వివరించుటకు ఇది చక్కని అవకాశం. దేవుని సత్యాలు వారి హృదయాలలో నాటబడునట్లు ప్రార్థించవలసిన అవసరత ఎంతో ఉంది. ఆదికాండములో మొదటి 11 అధ్యాయముల నుండి ప్రస్తుత పాఠ్య భాగములు తీసుకొనబడినవి. మీకు చక్కగా అర్థం కావడానికి ముందుగా ఈ అధ్యాయాలు చదువుకుంటే మంచిది.

* దేవుడు ఎవరు? – ఆయన గొప్ప సృష్టికర్త. ఆయన శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, ప్రేమామయుడు, దయ కలిగిన వాడు, సృష్టికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చే వాడు (1–4 పాఠాలు).
* మానవుడు ఎలాంటివాడు? – మానవుడు అవిధేయత,చెడుతనము, అపనమ్మకముతో నిండి తనకు ఇష్టమైన త్రోవలో నడిచేవాడు, పరిశుద్ధుడైన దేవుని న్యాయవిధులు కంటె, సాతాను యొక్క చెడు ఆలోచనలు అనుసరించేవాడు (5–7,9–10 పాఠాలు).
* పాపక్షమాపణకై దేవుని మార్గము – ఆదాము హవ్వల ద్వారా లోకములో పాపము ప్రవేశించింది, కాని దేవుడు తన కృపను బట్టి రక్తము ద్వారా పాపుల రక్షణకై మార్గాన్ని ఏర్పరిచాడు. యుక్త కాలమున దేవుని గొర్రెపిల్లగా లోకరక్షకుని గా ప్రభువైన యేసు ఈ భూమి మీదకు వచ్చి సాతాను అధికారాన్ని నాశనం చేశాడు. (6–7 పాఠాలు).
* దేవుని మార్గమును తృణీకరిస్తున్న మానవుడు – దేవుని హెచ్చరికలను దయను, సహనాన్ని మానవులు తిరస్కరిస్తూనే ఉన్నారు. జలప్రళయము తరువాత కూడా కయీను, నోవహు దినములలో వలె వారికి ఇష్టమైన చెడు త్రోవలో మానవులు నడుచుట 12వ అధ్యాయములో స్పష్టంగా చూడవచ్చు. అందువలన వారికి శిక్ష తప్పలేదు.

బైబిల్ మొత్తం అర్థం చేసుకోవడానికి ఈ అధ్యాయాలు పునాది వంటివి. ఆదికాండమును కొన్నిసార్లు “ఆదికాండము సువార్త” అని అంటారు. మానవ పతనము తరువాత దేవుడు ఏర్పరచిన రక్షణ మార్గమును మనము ఈ అధ్యాయాలలో స్పష్టంగా చూడగలము (హెబ్రీ 9:22).

# అధ్యాయము 2:   సృష్టికర్తయైన దేవుడు

**ఆదికాండము 1:1-5, కీర్తనలు 90:2, అ.కా.17:24-25, ప్రకటన 4:11**

**ఉద్దేశము/లక్ష్యము**: దేవుడు చీకటి నుండి వెలుగును వేరుపరచాడు అని చూపుట. మన హృదయాలలో కూడా ఆయన వెలుగు నింపగలడు అని బోధించుట.

**ముఖ్యాంశము**: ఈ ప్రపంచం ఎలా నిర్మించబడింది అని ఎప్పుడైనా ఆలోచించారా ? అది ఎలా ప్రారంభమైందో మీకు తెలుసా ? ఆదిలో ఈ సృష్టి ఎలా ఉండేది ? ఈ భూమి ఎలా ఉండాలి, సముద్రం ఎక్కడ ఉండాలి, కొండలు పర్వతాలు ఎంత ఎత్తు ఉండాలి, ఎన్ని రకాలైన పక్షులు జంతువులు చెట్లు ఉండాలి అని ఎవరు ఆలోచించారు ?

కొన్ని కోట్ల సంవత్సరాల క్రిందట అంతరిక్షములో పెద్ద విస్ఫోటనము సంభవించి దాని ద్వారా కలిగిన చిన్న చిన్న పదార్థాల వలన ప్రపంచం నిర్మించబడింది అని దేవుడిని విశ్వసించని వారు అనుకుంటారు. ఉదా. ఒక టేబుల్ ఉంది అనుకుందాము. అది పేలిపోయి చెట్టుగా మారుతుంది అంటే మీరు నమ్ముతారా? లేదు కదా! ఆ టేబుల్ చిన్న ముక్కలుగా అయిపోతుంది. సృష్టి కూడా ఆ విధంగా నిర్మించబడలేదు, కాని చాలామంది అదే నమ్ముతారు.

చిన్న జంతువులు క్రమంగా మార్పు చెందుతూ పెద్ద జంతువులుగా మారిపోతాయి అని వారి నమ్మకం. పెద్ద జంతువులు కూడా కాలక్రమేణా మనుష్యులుగా మారుతారు అని వారి వాదన. దీనినే పరిణామ సిద్ధాంతం అంటారు. మనము స్కూల్ లో, టి.వి. లో ఈ సిద్ధాంతాన్ని గురించి వింటూ ఉంటాము. అనేకులు దేవుడిని సృష్టికర్తగా అంగీకరించడానికి బదులుగా అసత్యమైన విషయాలను నమ్ముతుంటారు.

దేవుని గ్రంథమైన బైబిల్ లోని సత్యాలను క్రైస్తవులు నమ్ముతారు. సృష్టిని, అందులోని సమస్తమును తానే చేశాను అని దేవుడు ప్రకటించాడు. ఈ భూమి కేవలం కొన్ని వేల సంవత్సరాల క్రితం చేయబడినది అని మీకు తెలుసా? దేవుడు అన్నింటిని సంపూర్ణముగా సృష్టించాడు. ఈ విషయాలను గురించి బైబిల్ ఏమి వివరిస్తుందో ఈరోజు తెలుసుకుందాము.

**దేవుడు శాశ్వతమైన వాడు (నిత్యుడు)**: దేవుడు ప్రపంచమును నిర్మించకముందే ఉన్నాడు అని మీకు తెలుసా? (కీర్తనలు 90:2). దేవునికి ప్రారంభం అంటూ ఏమీ లేదు. ఆయన యుగయుగములు ఉన్న సజీవుడైన దేవుడు. పురుగులు కొన్ని రోజులు, చిన్న మొక్కలు కొన్ని వారాలు, చిన్న జంతువులు కొన్ని సంవత్సరాలు, మనుష్యులు 100 సంవత్సరాలు, పెద్ద వృక్షాలు 1000 సంవత్సరాలు బ్రతకవచ్చు. కాని ఏదో ఒక దినాన అవి అన్నీ మరణించవలసిందే. కాని దేవునికి మాత్రం మరణం లేదు. ఆయనకు పుట్టుక లేదు మరణము లేదు, ఆయన ఎల్లప్పుడూ సజీవుడు.

**పరలోకము దేవుని నివాసం**: దేవుడు సృష్టిని చేయకముందే పరలోకములో ఉన్నాడు అని మీకు తెలుసా? పరలోకము పరిపూర్ణమైన సంతోషము ఆనందముతో నిండి ఉంటుంది. అక్కడ ఎటువంటి చెడుతనము, దుఃఖము, మరణము ఉండవు (ప్రకటన 21:4). పరలోకములో దేవుని సింహాసనము ఎదుట కోట్లకొలది దేవదూతలు ఆయనను స్తుతిస్తూ, కీర్తనలు పాడుతూ ఉంటారు (ప్రకటన 5:11–12). పరలోకము ఎక్కడ ఉందో మనకు తెలియదు కాని అది ఎంతో అందమైన, అద్భుతమైన ప్రదేశం అని బైబిలు వివరిస్తుంది. ప్రభువైన యేసును విశ్వసించి ప్రేమించినట్లయితే సదాకాలము ఆయనతో కూడా మనము పరలోకములో ఉంటాము (యోహాను 14:3). అది ఎంత గొప్ప అద్భుతం కదా!

**లోకమును సృష్టించుట దేవుని ప్రణాళిక**: దేవుడు భూమిని సృష్టించాలని నిర్ణయించుకున్నప్పుడు మనుష్యులు నివసించుటకు తగినట్లుగా ఉండాలి అని అనుకున్నాడు. దానికి ముందుగా సృష్టి అంతా శూన్యముతో నిండిపోయి నిరాకారంగా ఖాళీగా ఉండేది (ఆదికాండము 1:2). దేవుడు ముందుగా భూమిని నిర్మించాడు. అప్పటికి భూమిపై నదులు పర్వతాలు పక్షులు పశువులు మానవులు ఏమీ లేవు. ఎటువంటి వెలుతురు కూడా లేదు. భూమి అంతటిపై చీకటి, జలము ఉండేవి. చీకటిలో ఉండటం ఎంత భయంకరమైన విషయం! దేవుడు సృష్టిని అలాగే వదిలేసి ఉండవచ్చు, కాని ఆయన ఆ విధముగా చేయలేదు. ఎంతో అందమైన స్థలాన్ని మనకోసం సిద్ధ పరచాలని ఇష్టపడ్డాడు.

ఆయన ఆరు దినములలో ఎలా సమస్తాన్ని సృష్టించాడు అనేది మనము రాబోయే తరగతులలో చూద్దాము. సృష్టి మొదటి దినమున దేవుడు ఏమి చేశాడు అనేది ఈ రోజు చూద్దాము.

**దేవుడు వెలుగును కలుగజేయుట** : దేవుడు మొదటి రోజు పలికిన మొదటి మాట – "వెలుగు కలుగును గాక". ఆ మాట పలుకగానే వెలుగు కలిగింది. దేవుడు ఎంతో జాలి గల కరుణామయుడు. మనకు వెలుగు లేకపోతే ఎక్కువ రోజులు బ్రతకమని ఆయనకు తెలుసు. వెలుగు లేకుండా మనము ఎలా బ్రతక గలము? ఏ పని చేయగలము? ఆహారము ఏ విధముగా తినగలము? మధ్యరాత్రిలో మీకు ఎప్పుడైనా మెలకువ వచ్చిందా? కొన్నిసార్లు నిద్రలో చెడ్డ కలలు వస్తే భయముతో మధ్యరాత్రిలో మేలుకుంటాము. ఇటువంటి సమయములో వెంటనే లైట్లు వెలిగిస్తాము. ఆ వెలుగులో గది అంతా చూసి ఏమీ భయపడవలసిన అవసరం లేదు అని ధైర్యం తెచ్చుకుంటాము. చీకటిలో ఎన్నో ఘోరమైన విషయాలు జరుగుతుంటాయి. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, కరెంటు లేకపోతే ఎలా ఉంటుందో ఒక సారి ఊహించండి.

వెలుగు దేవుడు మనకు ఇచ్చిన అద్భుతమైన బహుమానం. ఆ వెలుగు వలన దేవుని సృష్టిని మనము చూడగలము. తరువాత దేవుడు పగలు రాత్రి కలుగునట్లు వెలుగును చీకటిని వేరుపరచాడు. ఒక పగలు రాత్రి కలిసి ఒక రోజు (24 గం) గా లెక్కిస్తాము. గాఢాంధకారము నుండి వెలుగును కలిగించిన దేవుడు ఎంత గొప్పవాడు, ఎంత శక్తిమంతుడు! దేవుడు మాట పలకగానే ఆ ప్రకారమే జరిగింది. దేవుడు శూన్యములో నుండి సమస్తము సృష్టించాడు.

గోధుమపిండి లేకుండా ఇంట్లో మనము రొట్టెలు చేయగలమా? మీ నాన్నగారు పెట్రోల్ లేకుండా వాహనము నడిపించగలరా? అది అసాధ్యం, వీలు కాదు కదా. కానీ దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు (లూకా 1:37). దేవుడు లోకము కొరకు వెలుగును కలుగజేశాడు. తాను చేసిన దానిని చూసి దేవుడు ఎంతో సంతోషించాడు. సమస్త సృష్టిని ఆయన చేసిన విధానాన్ని వచ్చే వారం తెలుసుకుందాం.

**సందేశము**: దేవుడు అద్భుతమైన సృష్టికర్త అని ఈ రోజు మనము చూసాము. సృష్టిని చూచుటకు వీలుగా మనకు దేవుడు వెలుగును అనుగ్రహించాడు. సృష్టి అకస్మాత్తుగా, దానంతట అదే సంభవించలేదు, కాని సమస్త సృష్టిని దేవుడు ఆరు దినములలో కలుగజేశాడని బైబిల్ ఎంతో స్పష్టంగా తెలియజేస్తుంది. బైబిల్ లో ఉన్న విషయాలు అన్నీ సత్యమైనవి. దేవుని మాటలు నిజము అని మీరు నమ్ముతున్నారా? దేవుని అద్భుతమైన సృష్టిని, ఆయనచే సృష్టించబడిన వస్తువులను గురించి ఆలోచించినప్పుడు తప్పక ఆయన యందు విశ్వాసము ఉంచాలి అని బైబిల్ లో వ్రాయబడి ఉంది (రోమా 1:20).

**అన్వయింపు**: దేవుడు అద్భుతమైన వాడు – ఆయన సమస్తమును చేయగల సమర్థుడు. దేవుడు వెలుగును కలుగజేసిన విధానమును మనము ఈ రోజు చూసాము. యేసు – "నేను లోకమునకు వెలుగును" (యోహాను 8:12) అని చెప్పాడు. ఆయన ఈ భూమి మీదకి వచ్చి సిలువపై మరణించాడు. సిలువలో రక్తం కార్చుట ద్వారా పురుషులకు, స్త్రీలకు, బాలురకు, బాలికలకు పాపక్షమాపణ అంటే ఏమిటో చూపించాడు. మనము దేవుని మాటలను విని ఆయనకు లోబడాలి. మనము ప్రభువైన యేసును విశ్వసించిన యెడల మన చీకటి హృదయాలలో దేవుని అద్భుతమైన వెలుగు ప్రకాశిస్తుంది. అప్పుడు మనము క్రొత్త జీవితముతో నిజమైన సంతోషము కలిగి ప్రభువు కొరకు జీవిస్తాము. మీ హృదయాలలో దేవుని వెలుగు నింపబడి ఉన్నదా? (2 కొరింథి. 4:6).


**కంఠతవాక్యము**: దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను (ఆదికాండము 1:3).

## సృష్టికర్తయైన దేవుడు

# ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. ఆది 1:1




# సృష్టికర్తయైన దేవుడు



## ఆదియందు
## దేవుడు
## భూమ్యాకాశములను
## సృజించెను. ఆది 1:1

ఈ గుండ్రని వృత్తాన్ని నలుపు రంగుతో
దిద్ది, దానిని కత్తిరించి పైనున్న గుండ్రని
వృత్తంలో అతికించండి.



# పదాలను వెతకండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| దే | వు | డు | శ | వె | త | య | ఏ | ఆ | భ |
| ఋ | రా | ప | భి | లు | ఘ | స్వ | ర | ము | ఆ |
| ఏ | త్రి | ఘ | ఆ | గు | ర | ఢ | ఏ | ఢ | భి |
| ఏ | చీ | క | టి | ప్రా | రం | భ | ము | ప | భి |
| య | ప | ర | లో | క | ము | శ | ఏ | భి | భ |
| భూ | మి | ది | శ | భి | ఆ | ఆ | ఆ | ఏ | త |
| ఋ | ఋ | న | ఢ | భి | ఘ | భ | త్మ | ఆ | ఛ |
| ఆ | భి | ము | ఆ | ప | భ | ర | ఋ | ఘ | ఘ |
| య | ఆ | య | ఏ | ఢ | ఛ | త | భ | ఏ | ఆ |
| ఛ | ఋ | ప | ఏ | ఛ | త | ర | భి | ఆ | భి |

మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.

1. దేవుడు
2. పరలోకము
3. ఆత్మ
4. భూమి
5. చీకటి
6. స్వరము
7. వెలుగు
8. దినము
9. రాత్రి
10. ప్రారంభము